# రబి పంటకోత సమయంలో అంచనా ధరలు 2016-17

శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల, తిరుపతి వారి ఆధ్వర్యంలో నడుస్తున్న అగ్రికల్చరల్ మార్కెట్ ఇంటలిజెన్స్ సెంటర్ (అమిక్) వారు ఈ క్రింది రభీ పంటలకు అంచనా ధరలు విడుదల చేసారు .

## వేరుశనగ

కర్నూలు మార్కెట్ లో గత 14 సంవత్సరములు సరాసరి ధరలును, మార్కెట్ మార్కెట్ సర్వే ఆధారంగా మరియు ఆర్థిక విశ్లేషణ ద్వారా వచ్చిన అంచనా ఫలితాలు ఆధారంగా రబి పంటకోత సమయములో వేరుశనగ కాయలు ప్రస్తుతము ఉన్న మార్కెట్ పరిస్థితితులను బట్టి ధరలు దాదాపుగా ప్రతి క్వింటాకు రూ. 4800/- నుండి 5000/- వరకు వుండే అవకాశం వుంది. రైతులు దీనిని అనుసరించి విత్తే నిర్ణయం తీసుకోగలరు.

## మొక్కజొన్న

నిజామాబాదు మార్కెట్ లోని గత 15 సంవత్సరములు సరాసరి ధరలు, ఆర్థిక విశ్లేషణ మరియు మార్కెట్ మార్కెట్ సర్వే ఆధారంగా రబిలో మొక్కజొన్న పంటకోత సమయం నాటికీ ప్రస్తుతము వున్న మార్కెట్ పరిస్థితులు బట్టి దాదాపుగా ప్రతి క్వింటాకు రూ. 1350/- నుండి 1400/- వరకు వుండవచ్చునని అంచనా వేయడం జరిగింది. రైతులు దీనిని గమనించి నిర్ణయం తీసుకోవాలని సూచించడమైనది.

**ప్రొద్దుతిరుగుడు**

ప్రొద్దుతిరుగుడు గింజలు విషయంలో కర్నూలు మార్కెట్ గత 15 సంవత్సరములలో లభ్యమైన ధరల సరళని ఆధారంగా చేసుకొని శాస్త్రీయ విశ్లేషణ మరియు మార్కెట్ సర్వే ఆధారంగా చేసుకొని రభి కోత సమయములో ప్రస్తుతము ఉన్న మార్కెట్ పరితిస్థితులని బట్టి ప్రొద్దుతిరుగుడు గింజలు ధరలు అంచనా వేయడం జరిగింది. ఈ అంచనా ప్రకారం రాబోవు నెలల్లో ధరలు పెరిగే అవకాశం లేనందున ప్రతి క్వింటాలకు ఇంచుమించుగా క్వింటాలకు రూ. 3000/- నుండి 3400/- వరకు ఉండును. కావున రైతులు ఈవిషయమును దృష్టిలో పెట్టుకొని విత్తేనిర్ణయం తీసుకోవాలని సూచించడమైనది.

**సెనెగలు**

కర్నూల్ మార్కెట్లోని గత 15 సంవత్సరములు మోడల్ ధరల సరళని అదారంగా శాస్రీయ విశ్లేషణ మరియు మార్కెట్ సర్వే ఆధారంగా వచ్చిన అంచనా ఫలితాలు ఆధారంగా సెనగలు కోత సమయములో ప్రస్తుతము ఉన్న మార్కెట్ పరిస్థితులను బట్టి ధరలు దాదాపుగా క్వింటాలకు రూ. 5500/- నుండి 6000/- కు దగ్గరగా ఉండును. కాబట్టి రైతులు విత్తేనిర్ణయం తీసుకోవాలని సూచించడమైనది.